వర్డ్ అనాలజీ-2

వర్డ్ అనాలజీ

వర్డ్ అనాలజీలో కూడా ముందు రెండు పదాలు ఇస్తారు. ఈ పదాల మధ్య ఎలాంటి సంబంధం ఉందో కనుక్కొని, ప్రశ్నలో గల మూడో పదానికి, ఆప్షన్‌లలో గల ఏ పదంతో అలాంటి సంబంధం ఉందో కనుక్కొని, దాన్ని సమాధా నంగా గుర్తించాలి.

గతంలో వివిధ పోటీ పరీక్షల్లో వర్డ్ అనాలజీపై వస్తున్న ప్రశ్నలను పరిశీలించి, ఆయా పదాల మధ్య సంబంధాన్ని కింది విధంగా చెప్పుకోవచ్చు. అవి

- వ్యతిరేక పదాలు, సమాన అర్థాలు, దేశాలు – రాజధానులు, దేశాలు – కరెన్సీ, రాష్ట్రాలు – రాజధానులు, దేశ అధ్యక్షులు, రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు, వివిధ రకాల పనివాళ్లు, వారు చేసే పనులు, వారు వాడే వస్తువులు, వివిధ రకాల వస్తువులు, వాటిలోని భాగాలు.. ఇలా చెపుతూ పోతే ఎన్నో అంశాలు ఉంటాయి.

సౌర కుటుంబం:

1. చంద్రుడు : ఉపగ్రహం : : భూమి : _____

ఎ) సూర్యుడు బి) గ్రహం

సి) సౌర కుటుంబం డి) ఆస్టరాయిడ్

సమాధానం : (బి)

చంద్రుడు ఉపగ్రహమైతే, భూమి గ్రహం అవుతుంది.

2. సూర్యుడు : భూమి : : భూమి : _____

ఎ) గ్రహం బి) ఉపగ్రహం

సి) చంద్రుడు డి) సూర్యుడు

సమాధానం : (సి)

సూర్యుని చుట్టూ భూమి తిరుగుతుంది. అదే విధంగా భూమి చుట్టూ చంద్రుడు తిరుగుతాడు.

ప్రకృతి:

3. పువ్వు : మొగ్గ : : మొక్క : _____

(హోటల్ మేనేజ్‌మెంట్ 1996)

ఎ) విత్తనం బి) రుచి

సి) పువ్వు డి) కొమ్మ

సమాధానం : (ఎ)

పువ్వుకు ముందు రూపం మొగ్గ అదే విధంగా మొక్కకు ముందు రూపం విత్తనం.

4. సముద్రం : నీరు : : హిమానీ నది : ____

(సెంట్రల్ ఎక్సైజ్ 1994)

ఎ) రిఫ్రిజిరేటర్ బి) మంచుగడ్డ

సి) పర్వతండి) గుహ

సమాధానం : (బి)

సముద్రంలో నీరు ఉంటుంది. అదే విధంగా హిమానీ నదిలో మంచుగడ్డ ఉంటుంది.

5. శిల్పి : శిల్పం : : కవి : _____

(అసిస్టెంట్ గ్రేడ్ 1994)

ఎ) కేన్వాస్ బి) కలం

సి) పద్యం డి) ఉలి

సమాధానం : (సి)

శిల్పి శిల్పాన్ని తయారుచేస్తాడు. అదే విధంగా కవి పద్యాన్ని రాస్తాడు.

ప్రమాణాలు (Units)

6. దూరం : కిలోమీటరు : : కాలం : _____

ఎ) గంటలుబి) సమయం

సి) గడియారం డి) పైవన్నీ

సమాధానం : (ఎ)

దూరం ప్రమాణం కిలోమీటరు అదే విధంగా కాలం ప్రమాణం గంట

పరికరాలు – కొలతలు

7. అమ్మీటర్ : కరెంట్ : : భూకంపలేఖిని : _____

ఎ) భూకంపాలు బి) సముద్ర లోతు

సి) వేగం డి) ఏదీ కాదు

సమాధానం : (ఎ)

అమ్మీటర్‌ను కరెంట్ కొలవడానికి ఉపయో గిస్తాం. అదే విధంగా భూకంపలేఖినిని భూకంపాల తీవ్రతను కొలవడానికి ఉప యోగిస్తాం.

జీవరాశి – వర్గీకరణ

8. మానవులు : క్షీరదాలు : : పాములు : _____

ఎ) క్షీరదాలు బి) ఉభయచరాలు

సి) సరీసృపాలు డి) పక్షులు

సమాధానం : (సి)

మానవులు క్షీరదాల జాతికి చెందిన జాతి. పాములు సరీసృపాలకు చెందినవి.

వస్తువులకు సంబంధించిన పోలిక:

9. _____ : కన్ను : : క్యాప్ : _____ : : _____ : పుస్తకం

(గ్రూప్-1 1983-84)

ఎ) కనురెప్ప, పెన్ను, కవర్

బి) కళ్లద్దాలు, ఉన్ని, కాగితం

సి) చూపు, తల, అక్షరాలు

డి) సాకెట్, తలపై చర్మం, చేతులు

సమాధానం : (ఎ)

కనురెప్ప కన్నును, క్యాప్ పెన్నును, కవర్ పుస్తకాన్ని కాపాడతాయి.

పనివాళ్లు-వారు వాడే వస్తువులు:

10. డాక్టర్ : స్కెతస్కోప్ : : రైతు : _____

ఎ) వ్యవసాయం బి) పంటలు

సి) ధాన్యం డి) నాగలి

సమాధానం : (డి)

డాక్టర్ వాడే వస్తువు స్కెతస్కోప్. అదే విధంగా రైతు వాడే వస్తువు నాగలి.

పనివారు-వారు పని చేసే స్థలం:

11. ఉపాధ్యాయుడు : పాఠశాల : : డాక్టర్ : ____

ఎ) వైద్యం బి) ఇల్లు

సి) హాస్పిటల్ డి) మందులు

సమాధానం : (సి)

ఉపాధ్యాయుడు పనిచేసే స్థలం పాఠశాల. అదే విధంగా డాక్టర్ పనిచేసే స్థలం హాస్పిటల్

పనివారు-వారి ఉత్పాదనలు:

12. ధర్జీ : చొక్కా : : రచయిత : _____

ఎ) పెన్ను బి) కాగితం

సి) నవల డి) పైవన్నీ

సమాధానం : (సి)

ధర్జీ చొక్కాను తయారుచేస్తాడు. అలాగే రచయిత నవలను తయారుచేస్తాడు. (రాస్తాడు).

వర్డ్ అనాలజీలో రావడానికి అవకాశం ఉన్న ప్రశ్నలు, గతంలో వచ్చిన ప్రశ్నలను పరిశీలించాం. వర్డ్ అనాలజీ అంటే ఇప్పటి వరకు చెప్పుకున్న అంశాలే కావు. జనరల్ స్టడీస్‌లో గల ఏ అంశం నుంచైనా వర్డ్ అనాలజీలో ప్రశ్న రావచ్చు.

మాదిరి ప్రశ్నలు

1. Engagement : Marriage : : _____ : _____ (గ్రూప్-1 2008 ప్రిలిమ్స్)

a) Talk : Exaggeration
b) Success : Failure
c) Explosion : Destruction
d) Boy : Man

2. Good : Excellent : : _____ : _____ (గ్రూప్-1 2008)

a) Hill : Mountain
b) Bad : Immoral
c) Jealousy : Respect
d) Caution : Careless

3. Liquor : Drink అనే పదాన్ని తెలిపే ఒక రకమైన సంబంధాన్ని, కింది జతల్లో, ఏ పదాలు తెలియజేస్తాయి?

(గ్రూప్-1 2008)

a) Tea : Beverage
b) Bread : Jam
c) Snuff : Inhale
d) Cloths : Beauty

4. ఒక డాక్టర్ కర్తవ్యం రోగాన్ని నయంచే యడం. అయితే ఒక అధికారి/షరీఫ్ దేనికి ప్రయత్నిస్తారు?

(గ్రూప్-1 2007)

ఎ) దొంగతనంబి) చట్టం

సి) నేరం డి) న్యాయం

5. పుస్తకం మొదట 'భూమిక' వస్తుంది. పుస్తకం చివరలో వచ్చేది? (గ్రూప్-1 2007)

ఎ) తొలి దశబి) ఉపసంహారం

సి) ఉపోద్ఘాతండి) విషయసూచిక

6. ఆకుపచ్చ దీపం రాకపోకలలో, పోవడాన్ని సూచించడానికి గుర్తు. సైన్యంలో నక్షత్రాలు/ స్టార్లు దేన్ని సూచిస్తాయి? (గ్రూప్-1 2007)

ఎ) హోదాబి) సాహసం

సి) రక్షణ డి) అదృష్టం

7. చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. రాక్ గార్డెన్ ఎక్కడ ఉంది? (గ్రూప్-1 2007)

ఎ) అజ్మీర్‌బి) భోపాల్

సి) ఢిల్లీ డి) చండీగఢ్

8. Skin : Muscle : : Bone : _____ (గ్రూప్-1 1983-84)

a) Bloodb) Calcium

c) Marrowd) Veins

9. Letter : _____ : : _____ : Sentence (గ్రూప్-1 1983-84)

a) Mail, Words

b) Word, Phrase

c) Correspondence, Court

d) Alphabets, Words

10. _____ is to sentence as sentence is to _____

a) Crime, Judgement

b) Word, Paragraph

c) Jurry, Prose

d) Words, Legal

సమాధానాలు

1	సి	2	ఎ	3	ఎ	4	ఎ	5	బి
6	ఎ	7	డి	8	సి	9	బి	10	బి